కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, సీఅండ్ఎండీ

సింగరేణిలో కొత్త ప్రాజెక్టులు

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌రాజ్ ఠాకూర్

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 27 : సింగరేణిలో నూతన గనులను ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఆదివారం ఓసీపీ-1 ప్రాజెక్టు గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో సంస్థ సీఅండ్ఎండీ బలరాం, డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి లతో కలిసి ప్రాజెక్టు ఆవరణలో కేక్ కట్ చేసి మాట్లాడారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంస్థలో ఓసీపీ-1 50యేండ్లు నిర్విరామంగా ఉత్పత్తి వెలికి తీసి ఎన్నో అవార్డులు, రికార్డులు సాధించడం అభినందనీయమన్నారు. కార్మికుల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు యాజమాన్యం పెద్దపీట వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు, ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కే రాజ్‌కుమార్, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ జనక్‌ప్రసాద్,అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, ప్రాజెక్టు మేనేజర్ ఉదయ్‌హరిజన్, సేఫ్టీ అధికారి కోటయ్య పాల్గొన్నారు.

రామగుండంను కార్పొరేషన్ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

గోదావరిఖని, అక్టోబర్ 27: మున్సిపాలిటీగా ఉన్న రామగుండంను కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రూరల్ అర్బన్ అథారిటీ అభివృద్ధి సంస్థ ఏర్పాటు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్బన్ అథారిటీ అభివృద్ధి సంస్థను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జీవో విడుదల చేసిన సీఎం, మంత్రులకు నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

ఆర్థిక సాయం

విఠల్‌నగర్‌కు చెందిన డయాలసిస్ పేషెంట్ మేకల సరోజన, లెనిన్‌నగర్‌కు చెందిన దివ్యాంగుడు అన్వేశ్‌కు రూ.5వేల చొప్పున సహృదయ ఫౌండేషన్ ఇద్దరికి రూ.10 వేల సాయం అందించింది. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సాయం అందజేశారు. ఇక్కడ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, ఎండీ ముస్తఫా, నాయకులు చుక్కల శ్రీనివాస్, దీటి బాలరాజు, తిప్పారపు శ్రీనివాస్, నీడ సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేశ్‌గౌడ్ ఉన్నారు.

ఎన్‌సీసీ కేడెట్లకు అభినందన

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 27: పట్టణంలోని సెక్రెడ్ హార్ట్ పాఠశాల ఎన్‌సీసీ కేడెట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ అభినందించారు. ఇటీవల పాఠశాల ఎన్‌సీసీ కేడెట్ ఎం అమృత్ సాయి హిమాచల్ ప్రదేశ్‌లోని మౌంట్ పటాల్సును 12గంటల్లో అధిరోహించి జిల్లా నుంచి రికార్డు సాధించాడు. ఎన్ అచ్యుత్‌నందు, పీ కార్తిక్, కే రాజ్‌కుమార్, కే సాయిచరణ్ ఆంధ్రప్రదేశ్‌లోని అరకు ట్రెక్కింగ్ ఎక్సపెడిషన్ చేయడంపై ఎమ్మెల్యే అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చిన ఎన్‌సీసీ ఫస్ట్ ఆఫీసర్ జ్యోత్సను అభినందించారు.

గోదావరిఖని స్టేడియంలో మకాం వేసి వానరాల గుంపు

మైదానంలోనే మకాం

- మూడు నెలలుగా ముప్పు తిప్పలు...
- ఖని స్టేడియంలో తిష్టవేసిన వానర సైన్యం
- వాకర్స్‌పై ముప్పేటా దాడి

కోల్‌సిటీ, అక్టోబర్ 27: ఒకటి కాదు..రెండు కాదు...మూడు నెలలుగా గోదావరిఖని జవహర్‌నగర్ సింగరేణి స్టేడియం వానర సైన్యానికి అడ్డాగా మారింది. అరణ్యం నుంచి జనారణ్యంలోకి వచ్చిన వానరాలు ఈ మైదానాన్ని ఆవాసంగా చేసుకొని వాకర్స్‌ను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. శుక్రవారం రాత్రి వ్యాయామానికి వచ్చిన మహిళా వాకర్స్‌పై విరుచుకపడి ముప్పెట దాడి చేయడంతో భయంతో బయటకు పరుగులు తీశారు. పురుషులు చేతిలో కర్రలు పట్టుకొని వాకింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తొలుత పదుల సంఖ్యలో వచ్చిన వానరాలు ఇప్పుడు వందల సంఖ్యకు చేరుకున్నాయి. గుంపులు గుంపులుగా స్టేడియంలోనే మకాం వేయడంతలో వాకర్స్ భయం గుప్పిట్లో నడక సాగిస్తున్నారు. అటు సింగరేణి అధికారులు గానీ, ఇటు నగర పాలక సంస్థ అధికారులు గానీ పట్టించుకోవడం లేదు. వందల సంఖ్యలో ఉన్న ఈ వానర సైన్యం వేల సంఖ్యలోకి చేరుకోకముందే చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

పెద్దపల్లి టౌన్, అక్టోబర్27: పెద్దపల్లి పట్టణ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 13,14వ, వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. టీయూఎఫ్ఐడీసీ ప్యాకేజి నిధుల ద్వారా మంజూరైన రూ. 67లక్షలతొ బీటీ రోడ్డు, సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయించేందుకు నిధులు కేటాయించామని తెలిపారు. రానున్న రోజుల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భూషణవేని సురేశ్‌గౌడ్, కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్, ఉప్పు స్వరూప-రాజు, నాయకులు మందల సత్యనారాయణరెడ్డి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హమాలీల నిరసన

గోదావరిఖని, అక్టోబర్ 27: కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ప్రధాన కూరగాయల మార్కెట్‌లో హమాలీలు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు ఎంఏ గౌస్ మాట్లాడారు. 30 ఏళ్లుగా మార్కెట్‌లో హాల్‌సేల్ వ్యాపారుల వద్ద పనిచేస్తున్న హమాలీలకు మూడేళ్ల క్రితం పెంచిన కూలి రేట్లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. కాలపరిమితి ముగిసి ఏడాది అవుతున్నా కూలిరేట్ల పెంపుపై వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇక్కడ హమాలీ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, సతీశ్, ఎండి జానీమియా ఉన్నారు.

నిరసన తెలుపుతున్న హమాలీలు

మంథని : పోస్టర్ ఆవిష్కరిస్తున్న మీ సేవా నిర్వాహకులు

మీ సేవా నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

మంథని, అక్టోబర్ 27: తమ సమస్యలు పరిష్కరించాలని మీ సేవా నిర్వాహకులు కోరారు. తెలంగాణ మీసేవా ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను మంథనిలో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మీ సేవా నిర్వాహకులు సమావేశాన్ని నవంబర్ 4న హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళా భవన్ వేదికలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యూఐడీఏఐ, మీ సేవా కమిషనర్, టీజీటీఎస్ చైర్మన ఈఎస్డీ డిప్యూటీ డైరెక్టర్లు, టీజీటీఎస్‌టీజీ ఆన్‌లైన్ అధికారులు హాజరుకానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి మీసేవా నిర్వాహకులు పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరా రు. కార్యక్రమంలో మీసేవా ఫెడరేషన్ నాయకులుఅట్టెం రాజేందర్, ప్రభాకర్‌రావు, చంద్రశేఖర్, బండారి రమేశ్, పర్శవేన సతీశ్, పుప్పాల సతీశ్, మేడి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మీసేవా సంఘ నాయకులు

ఓదెల, అక్టోబర్ 27: మీసేవా సంఘ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే విజయరమణారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్‌లను ఆదివారం కలిశారు. మీసేవా నిర్వాహకుల సమస్యలపై నవంబర్ 4న హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళా భవన్‌లో నిర్వహించనున్న సమావేశానికి ఆహ్వానించారు. ఇక్కడ మీ సేవా సంఘ నాయకులు శ్రీనివాస్, బండారి రాజ్‌కుమార్, మల్లేశం, భూమేశ్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలి

మాట్లాడుతున్నయూనియన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్

జూలపల్లి, అక్టోబర్ 27 ః పంచాయతీ కార్మికులతో కాలపరిమితి లేకుండా పనులు చేయించుకుంటున్న ప్రభుత్వం అన్ని సమస్యలు తీర్చి చిత్తశుద్ధి చాటుకోవాలని పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యలు తీర్చాలని కోరుతూ విధులు బహిష్కరించి సోమవారం ఎంపీపీ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద వచ్చే నెల 5, 6 తేదీల్లో 48 గంటల పాటు దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. యూనియన్ మండల గౌరవాధ్యక్షుడు ఆసంపెల్లి బాణయ్య, మండల అధ్యక్షుడు వైద్య సంపత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల నగేశ్, ఉపాధ్యక్షుడు అప్సర్, కోశాధికారి ముంజం సూర్యానందం, సహాయ కార్యదర్శులు వేల్పుల భాస్కర్, బద్రి లక్ష్మణ్ పాల్గొన్నారు.

యూపీఎల్ అధికారులకు నోటీసులు

జ్యోతినగర్, అక్టోబర్ 27: ఎన్టీపీసీకి అనుబంధంగా కొనసాగిన యూటిలైటీ పవర్‌టెక్ లిమిటెడ్ (యూపీఎల్) కంపెనీ అధికారులకు ఎన్టీపీసీ పోలీసులు అరెస్ట్ నోటీసులు జారీ చేశారు. వివరాలిలా ఉన్నాయి. యూపీఎల్ కంపెనీని 2023 జూన్‌లో మూసివేశారు. అంతకుముందు 2020, 2023లో రామగుండం ఎన్టీపీసీలో యూపీఎల్ కింద సబ్ కాంట్రాక్ట్ పనులు చేపట్టిన ఎన్టీపీసీ టీటీఎస్‌కు చెందిన సబ్ కాంట్రాక్టర్ చందా రాధాకిషన్‌రావుకు యూపీఎల్ సంస్థ చెల్లించాల్సిన సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం రూ. 48,69,724 లను చెల్లించకుండా మోసం చేశారని బాధిత సబ్‌కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు ఈ నెల 19న యూపీఎల్ సీఈవో జితేంద్రసింగ్ చార్డియా, రామగుండం ఎన్టీపీసీ యూపీఎల్ ఆర్ఎం కైలాస్ ప్రసాద్, ఫైనాన్స్ మేనేజర్ స్వాతి శుక్లా, యూపీఎల్ హెడ్‌ఆఫీస్ డిప్యూటీ మేనేజర్ హెచ్ఆర్ సీమాప్రసాద్ లపై చీటింగ్ కేసుమోదైంది. కేసు విచారణలో భాగంగా ఎన్టీపీసీ పోలీసులు శనివారం నలుగురు యూపీఎల్ అధికారులకు 35బీఎంఎస్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో విచారణకు హాజరుకావాలని పేర్కొన్నారు.

రామగుండం కమిషనర్ బదిలీ

కోల్‌సిటీ, అక్టోబర్ 27: రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ బదిలీ అయ్యారు. గత ఫిబ్రవరి 16న రంగారెడ్డి జిల్లా నుంచి రామగుండం నగర పాలక సంస్థకు కమిషనర్‌గా వచ్చిన ఆయన ఏడు నెలలకే బదిలీ అయ్యారు. గత నెలలో సెలవుపై వెళ్లిన కమిషనర్ తన సిమ్ కార్డును సైతం కార్యాలయంలో అప్పగించారు. ఖమ్మం జిల్లా ఇల్లందు మున్సిపాలిటీ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం కమిషనర్ (ఎఫ్ఏసీ)గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే జనవరి 25వ తేదీతో రామగుండం నగర పాలక వర్గం పదవీ కాలం ముగియనుంది. ఆ తర్వాత ఎన్నికలు జరిగే దాకా అదనపు కలెక్టర్ అరుణశ్రీనే కొనసాగిస్తారా..? లేక కమిషనర్‌గా వేరేవారిని నియమిస్తారా? అన్నది వేచి చూడాలి. కార్పొరేషన్ సెక్రటరీ రాజు గ్రేడ్-2 హోదాపై మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీకి కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

మహాసభలో మాట్లాడుతున్న సీపీఎం నేత భూపాల్

జ్యోతినగర్, అక్టోబర్ 27: ఆరు గ్యారంటీలతో రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కే భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎన్టీపీసీలోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో జరిగిన సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ రెండో మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలన్నారు. రైతులకు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చి కార్మిక కార్పొరేట్ యాజమాన్యాలకు కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మహాసభలో ముందుగా సీపీఎం నేతలు సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, ఇతర నేతలతోపాటు ఉక్రెయిన్ రష్యా యుద్ధం, పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో మృతిచెందిన ప్రజలకు, ఎన్టీపీసీ, సింగరేణిలో ఇటీవల మృతి చెందిన కార్మికులకు సంతాపం తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య, కార్యదర్శి వర్గసభ్యులు ముత్యంరావు, మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, ఎం రామాచారి, కాదాసి మల్లేశ్, రాజ్‌కుమార్, నాగమణి, గీతాంజలి, పుష్ప, మహాలక్ష్మి, సంపత్, సాంబయ్య ఉన్నారు.

సమాజాభివృద్ధికి పాటుపడాలి

పెద్దపల్లి ఐటీఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

పెద్దపల్లి, అక్టోబర్27: సేవా భావంతో సమాజాభివృద్ధికి పాటుపడాలని ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ (ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లా ఏరియా) వైస్ ప్రెసిడెంట్ టీ కుమారస్వామి, 303 గవర్నర్ ఎల్లాగౌడ్ కోరారు. పెద్దపల్లి ఐటీఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్‌తో ఆదివారం ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా కొట్టె లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా గుంటి కుమారస్వామి, సెక్రటరీగా చింతపండు రాజమల్లు, ప్రచార కార్యదర్శిగా కృష్ణారెడ్డి, కోశాధికారిగా సతీశ్, సలహాదారులుగా కొమ్ము సుధాకర్, చింతపండు కొమురయ్య, సంది సంపత్ రెడ్డి, వైద దశరథం, ఈసీ మెంబర్లుగా ధరణి సతీశ్, ఏలువాక రమేశ్, రమణ, రాజ మౌళి, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేశం, చంద్రారెడ్డి, బండారి వెంకన్న, నరేందర్ ప్రమాణ స్వీకారం చేశారు. అశోక్ కుమార్, భారతి, వెంకట్‌రెడ్డి, సుధాకర్ రావు, జగదీశ్ గౌడ్ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

సుల్తానాబాద్, అక్టోబర్ 27 : ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన అంతటి అన్నయ్యగౌడ్‌ను సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 9వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కరీంగనర్, వరంగల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నయ్యగౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో తడక కుమారస్వామి, ఎల్లాగౌడ్, సుధాకర్‌రావు, బూర జగదీశ్వర్‌రెడ్డి, గుడిపాటి రమణారెడ్డి, నాగుల కుమారస్వామి, టీకే రాజు, తిరుమల, నయీమ్, ఆసీఫ్, సలీం, మేరాజ్ బాబర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED PLOTS

★Plots Required: WANTED PLOTS & ACRE'S OF LANDS: SHAMEERPET, VIDHARBA ALIYABAD, INDUS PARK, CELEBRITY HOMES MY SPACE, GAYATRI LAYOUT THUMKUNTA, ORIJITHA LAYOUT, SILENT WORLD, S.N.R. LAYOUT, THIMMAIAPALLY, BOLLARAM AND NEAR BY CONTACT: 9949922669
NTK-335008

కావలెను

★కరీంనగర్ ప్రశాంత్‌నగర్ లోని హిమాలయ మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు డ్రైవర్లు మరియు హెల్పర్లు (M/F) కావలెను. భోజనం+వసతి కల్పించబడును. సంప్ర॥ సెల్: 7981054327, 7093413912
NTK-335404

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008289703.
KNR-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించాలి

ధర్మారం : మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యకారుల ఫోరం నాయకులు

ముత్తారం, అక్టోబర్ 27: ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించాలని, ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో 10శాతం ఉద్యమకారులకు కేటాయించాలని కోరారు. ఇక్కడ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఇందారపు లక్ష్మి, మండల కార్యదర్శి అల్లం తిరుపతి, ఉపాధ్యక్షుడు నరేశ్, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, ఉద్యమకారులు అమ్ము శ్రీనివాస్, కొమురయ్య, నేరెళ్ల కుమార్, తూటి లక్ష్మణ్, బాలమల్లు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ధర్మారం,అక్టోబర్27:అసెంబ్లీ ఎన్నికల సమయయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని ఉద్యమకారులు డిమాం డ్ చేశారు. ధర్మారంలో ఆదివారం వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయలో టీపీసీసీ అధ్యక్షుడిగా హోదాలో రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులు, కళాకారుల సమస్యలను పరిష్కరిస్తామని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింతల తిరుపతి, ప్రధానకార్యదర్శి హన్మాన్ సింగ్, ఉద్యమకారులు పాకాల రాజయ్య, మూల మల్లేశం, పాక వెంకటేశం, సొల్లు ఓదెలు, దేవి వీరేశం, పుట్ట శ్రీనివాస్, చొప్పదండి సతీశ్ పాల్గొన్నారు.

చిన్నారులకు ఆర్థిక సాయం అందజేస్తున్న రమేశ్ స్నేహితులు

బాల్య మిత్రుడి పిల్లలకు చేయూత

ఎలిగేడు, అక్టోబర్ 27: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన బాల్య మిత్రుడి పిల్లలకు అండగా నిలిచారు. ర్యాకల్‌దేవ్‌పల్లికి చెందిన బుర్ర రమేశ్, అతని భార్య రమలకు కూతుళ్లు హర్షిత, సుచిత ఉన్నారు. అనారోగ్యంతో రమేశ్, రమ ఐదేళ్ల క్రితం చనిపోయారు. అనాథలైన ఆ పిల్లలకు అండగా నిలిచేందుకు రమేశ్ బాల్య మిత్రులు ముందుకు వచ్చారు. ఎలిగేడు ప్రభుత్వ పాఠశాల 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ. 50 వేలు సేకరించారు. ఆదివారం ఆ పిల్లలకు అందజేసి మానవత్వం చాటుకున్నారు.

నేత్రదానానికి ముందుకు రావాలి

ఓదెల, అక్టోబర్ 27: మరణానంతరం నేత్రాలను దానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ బాధ్యులు కోరారు. ఓదెలకు చెందిన మేకల ఓదెలు ఇటీవల మృతి చెందగా, అతని కళ్లను కుటుంబ సభ్యులు దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ తరపున ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, వంగ రాయమల్లు, సదాశయ ఫౌండేషన్ నాయకుడు భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

మంథని, అక్టోబర్ 27: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం మంథని డివిజన్‌లో పర్యటించునున్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-3 కార్యాలయం వద్ద ఏకో పార్కుకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే మంథనిలోని ఏఎంసీ కేంద్రంలో, ఎక్లాస్‌పూర్‌లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలోని రోహిణీ ఫౌండేషన్ హైదరాబాద్ నేతృత్వంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు డెంటల్, స్క్రీనింగ్ క్యాంపును మంత్రి ప్రారంభించనున్నారు.

నేడు కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మంథని ఏఎంసీ కేంద్రంలో, ఎక్లాస్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించనున్నట్లు మంథని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలి పా రు. సంఘం పాలక వర్గ సభ్యులు, అధికా రు లు, రైతులు విజయవంతం చేయాలని కోరారు.

29న నేత్ర వైద్య శిబిరం

పెద్దపల్లి, అక్టోబర్27: ఈనెల 27న పెద్దపల్లిలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పెద్దపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేల్పుల రమేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి దవాఖాన సౌజన్యంతో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచితంగా కంటి పరీక్షలు చేయనున్నట్లు వివరించారు. అవసరమైన వారికి రేకుర్తి దవాఖానకు తరలించి ఉచితంగా అపరేషన్ చేయిస్తామని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఐలు మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా చందాల శైలజ

శైలజ

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 27: గోదావరిఖని సీనియర్ మహిళా న్యాయవాది చందాల శైలజ మూడోసారి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా ఎన్నికైంది. ఈ నెల 26,27 తేదీల్లో ఖమ్మంలో జరిగిన ఐలు మూడో రాష్ట్రస్థాయి మహిళా కన్వెన్షన్‌లో శైలజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమె ఎంపికపై ఐలు జిల్లా అధ్యక్షుడు గోషిక ప్రకాశ్, ప్రధానకార్యదర్శి మహమ్మద్ ఉమర్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు ఆసంపల్లి రవి, ప్రధానకార్యదర్శి రామటెంకి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎరుకుల ప్రదీప్, సీనియర్, జూనియన్ అభినందనలు తెలిపారు.

నేటి నుంచి అంతర్ జిల్లా వాలీబాల్ పోటీలు

కోల్‌సిటీ, అక్టోబర్ 27: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంల